# బతకడానికి నాకు ఒక్క యేడాది మాత్రమే ఉన్నట్టయితే

డేవిడ్ రోపర్

ఇంకో సంవత్సరం గడిచిపోయింది. (గ్లాసు) గాజు గడియారం గుండా మరో పన్నెండు నెలలు గతించిపోయాయి, వాటిని 2003లో ఇక ఎప్పటికీ తిరిగి పొందలేము.[1] క్యాలెండరు మీద పేజీలు అంటించ ప్రయత్నించి ఏ ప్రయోజనం లేదు. సరిగదా గడియారపు ముండ్లను వెనుకకు తిప్పినంత మాత్రాన ఏ ఉపయోగం కూడా లేదు. 2003 శాశ్వతంగా గతించిపోయింది, అది యిక మార్పు చేయబడదు.

ఏదియెలాగున్నా, దేవుడు మనకొక నూతన సంవత్సరాన్ని ప్రసాదించాడు – ఆయన కాలమనే స్టోర్ హౌస్‌లోనుండి క్రొత్తగా ముద్రింపబడి తాజాగా వచ్చింది. అందులో 365 రోజులు; 8,760 గంటలు; 5,25,600 బంగారు గడియలు లేక నిమిషాలు యిమడ్చబడ్డాయి. ప్రశ్నేమంటే – ఇంతకు నీవు వాటితో ఏమి చేయబోతావు? ఒక విధంగా క్రీ.శ. 2004 ప్రభువునకు చెందుతుంది. "A. D.," *anno Domini*, అంటే, "ప్రభువు యొక్క సంవత్సరంలో" అని దాని భావం. మరోవిధంగా ఈ సంవత్సరం మనకు చెందుతుంది – ఉపయోగించుకొనడానికి గాని, వృధాచేయడానికిగాని.

నూతన సంవత్సరం ఎంత ప్రశస్తమైనదో తెలియజేయడానికి గాను: "బ్రదకడానికి నాకు ఒక్క యేడాది మాత్రమే ఉన్నట్టయితే" అనే చర్చనీయాంశాన్ని ఆలోచింప గోరతాం. "నీ సంగతులు చక్కబరచుకో నీ బ్రదుకుకు ఒక్క సంవత్సరమే యిక ఉంది" అని డాక్టర్ చెప్పితే ఎలాగుంటుంది? అలా సంభవించవచ్చు తెలుసా? "రేపటి దినమును గూర్చి అతిశయపడకుము ఏ దినమున ఏది సంభవించునో అది నీకు తెలియదు" (సామె. 27:1). "రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే" (యాకోబు 4:14). జీవించడానికి యికను కొద్ది కాలమే ఉందని ఎరగడంవలన మనం జీవించే విధానంలో వ్యత్యాసం ఉండే అవకాశం లేదా?

మరణాన్ని ఎదుర్కొనడం కొంతమందిని బుద్ధిహీనంగా ప్రవర్తించేటట్టు చేసింది. ఉదాహరణకు, పేరుమోసిన హంతకునికి మరణ దండన విధించినప్పుడు, అంతమువరకు "ఎదిరించబడినట్టి, మరియు ఎక్కువ మాట్లాడనివాడుగా" మిగిలిపోయినట్టు వార్తా పత్రిక చెప్పింది. మరణం కలుగుతుందనే ఆలోచన అవివేక ప్రవర్తనకు దారి తీస్తుందనడానికి మరో ఉదాహరణ: కాలిఫోర్నియాలోని విన్‌చెస్టర్ హౌస్. దాన్ని నిర్మించడానికి ముప్పదియారు సంవత్సరాలు కోట్ల డబ్బు వ్యయం చేయబడింది. అందులో వందలాది

గదులున్నాయి, వాటిలో ఎక్కువ భాగం దిగుమతి చేసికొన్న అరుదైన కలపతో చేయబడింది. ఆమె కదుతూ ఉన్నంత కాలం చనిపోదని ఒక "జ్యోతిష్యుదు" చెప్పినందున శ్రీమతి శారా విన్ చెస్టర్ యొక్క కుతూహలం పెరిగింది.

మరణాన్ని ఎదుర్కొంటామనే వాస్తవం మనలో ఎక్కువ మందిని తీవ్రంగా ఆలోచింప జేస్తుంది – అవసరమైన మార్పులు చేసికొనేలా చేస్తుంది. రాజైన హిజ్కియాకు మరణాంతకమైన వ్యాధి కలిగినప్పుడు, ప్రవక్తయైన యెషయా అతని వద్దకు వచ్చి – "నీవు మరణమవుచున్నావు, బ్రదుకవు గనుక నీవు నీ యిల్లు చక్కబెట్టుకొనుమని యెహోవా సెలవిచ్చుచున్నాడని" చెప్పాడు (2 రాజులు 20:1). ప్రతివానికి అది మంచి సలహాయై ఉంది.

"బ్రదకడానికి నీకు ఒకే సంవత్సరముందని" నాకు చెబితే అప్పుడేమౌతుంది? ఈ ప్రశ్న గురించి ఆలోచించి చేసుకున్న తీర్మానాల్లో కొన్ని యిక్కడ ఉంచబడ్డాయి.

## విలువలకు అది నాకు క్రొత్త అర్థాన్నిస్తుంది

ఎక్కువ ప్రాముఖ్యంగా యిప్పుడు నాకు కన్పించేది అల్పమయ్యిందిగా దొర్లుకొంటూ పోతుంది. దైవ ప్రేరేపితుడైన లేఖకుని యొక్క మాటలు అధికమైన భావాన్ని చేకూర్చుతాయి: "లోకములో ఉన్నదంతయు, అనగా శరీరాశయు నేత్రాశయు జీవపు డంబమును, తండ్రివలన పుట్టినవి కావు; అవి లోకసంబంధమైనవే. లోకమును దాని ఆశయు గతించిపోవుచున్నవి గాని, దేవుని చిత్తమును జరిగించువాడు నిరంతరమును నిలుచును" (1 యోహాను 2:16, 17). నాకైతే, లోకము ఒక కొద్ది సంవత్సర కాలంలో గతించి పోతుంది. ఈ విధంగా, గతంలో ఉన్నంతగా లోకాశలు లేక ఆకర్షణలు యిప్పుడు నాపై అంత ప్రభావాన్ని కనపరచవు. ప్రాథమికమైన నా ఆలోచన అంతా "యుగయుగములు జీవించడం" చుట్టే తిరుగుతూ ఉంటుంది.

ఇలా కేంద్రీకృతమైన ఆలోచన తప్పక నా దృక్పథాన్ని మార్చుతుంది.

(1) **అల్పమైన సంగతుల విషయంలో నేను ఓర్పును కోల్పోను.** నన్ను విసిగించే చిన్న విషయాలు ప్రాముఖ్యం కానివిగా కన్పిస్తాయి. నేను ఎక్కువ ఓర్పుగా, దయగా, అర్థం చేసికొనేలాగున, ప్రేమగా మారిపోతాను. మునుపు చేయని మాట్లాడని ప్రేమ కార్యాలు, మాటలు వ్యక్తపరచబడతాయి. విపత్తును కలిగించిన చిన్న విషయాలేవీ నన్ను కదిలించవు.

(2) **నేను జీవితాన్ని అధిక సంతోషంతో అనుభవిస్తా.** ఈ జీవితాన్ని ఆనందంతో అనుభవించుడని దేవుడు మనలను కోరుతున్నాడు. "మెట్టుకు నా సహోదరులారా, ప్రభువునందు ఆనందించుడి" అని పౌలు తెలిపాడు (ఫిలిప్పీ. 3:1ఎ). ఇంకను అతడిలా అన్నాడు: "ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" (ఫిలిప్పీ. 4:4).

మనలో ఎక్కువ మందికి తప్పుడు యజమానులుంటారు. ఈ లోకము దానిలోనున్నదంతయు మనిషికి సేవ చేయడానికే ఉంది – అయితే అనేకులు లోకానికి దాసులౌతున్నారు. జీవనోపాధిని సంపాదించుకొనడంలో నాకింకా అనేక సంవత్సరాలుంటే

జీవితాన్ని సంతోషంగా అనుభవించడానికి సమయం అరుదుగా ఉందనుకుంటాను; అయితే ఒకే సంవత్సరం మిగిలి పోయిందంటే, నేను సమయాన్ని నిలుపుకుంటాను.

ఈ నూతన దృక్పథం లోకాన్ని గూర్చి నాకు నూతన అవలోకాన్ని యివ్వడం మాత్రమే గాక, నన్ను గూర్చి నేను ఎంచుకోదగిన నూతనమైన గ్రాహ్యతను నాకు యిస్తుంది. మనలో కొందరం వేగం తగ్గించం ఎందుకంటె, లోలోపల, మనం లేకుండ జీవితం జరగదని మనం ఆలోచిస్తూ ఉంటాం. ఇప్పుడు నేను ఎదుర్కోవలసిన వాస్తవమేమంటే, ఒక సంవత్సరంలో, నేను లేకపోయినా జీవితం కొనసాగుతుంది. అలాటప్పుడు, తక్కువ ప్రాముఖ్యమైన దానికొరకు నన్ను నేను ఎందుకు వెచ్చించుకోవాలి? నేను జీవించడానికి నాకు ఒక్క సంవత్సరమే ఉన్నట్టయితే, నేను జీవితంలో అధిక సంతోషం అనుభవించడానికి ప్రయత్నిస్తాను.

(3) **నేను నా సమయాన్ని ఎక్కువ వివేకంగా వినియోగిస్తాను.** వ్యయం చేయలేనంత సమయం మనకు దాచబడియున్నట్టు మనలో అనేకులు సమయాన్ని వినియోగిస్తూ ఉంటారు. కాలం ఎంత విలువైనదో మనం అభినందించలేం. అమెరికా దేశపు ప్రసిడెంటుగా ఉండిన బెన్ ఫ్రాంక్లిన్ ఇలా అన్నాడు: "నీవు జీవితాన్ని ప్రేమిస్తున్నావా? కాలాన్ని వ్యర్థం చేయకు; ఎందుకంటె జీవితాన్ని చేసిన పదార్థం అదే."[2] "దినములు చెడ్డవి గనుక, మీరు సమయమును[3] పోనియ్యక సద్వినియోగము చేసికొనుచు, అజ్ఞానులవలె కాక, జ్ఞానులవలె నడుచుకొనునట్లు జాగ్రత్తగా చూచుకొనుడి" అని పౌలు తెలియజేశాడు (ఎఫెసీ. 5:15, 16).

మనలో ఎక్కువ మందికి మనం సంపూర్తి చేయగోరిన ప్రణాళికలు ఉంటాయి, వాటికి సమయం లేదని మనం అంటాం. సత్యాన్ని ఎరిగియున్నట్టయితే, వాటిని ముగించడానికి చాలినంత సమయాన్ని మనం వ్యర్థం చేశాం. కొన్ని సంవత్సరాలుగా ఒక పుస్తకాన్ని వ్రాస్తున్నాను గాని దాన్ని ముగించడానికి సమయం లేదు. ఇటీవల నేనొక మనిషిని గూర్చి చదివాను. తన క్రమమైన దిన చర్యలో జోక్యం పుచ్చుకోకుండ అతడు ఇరవై పుస్తకాలకు పైగా వ్రాశాడట మామూలు కంటె అనుదినం ఒక గంట ముందుగా నిద్రనుండి లేచి, ఆ గంట సమయాన్ని రచనలో పెట్టడంవలన ఆ కార్యం సాధించాడట. మనం వ్యర్థం చేయని కాలంతో ఎంత గంభీరమైన కార్యాలను సాధించి యుండేవారమో! ఒకే సంవత్సరం జీవించడం అయితే, ప్రతి నిమిషము సంపూర్ణంగా వినియోగించడానికి అనుగ్రహింపబడిన ప్రశస్తమైన బహుమతియై ఉంది.

రెండు లేక మూడు నిమిషాలు – రెండు లేక మూడు గంటలు;
ఈ మన జీవితంలో వాటి అర్థమేమైయుంటుంది?
సమయంగా ఎంచితే, అది అంత ఎక్కువ కాదు,
అయితే నిమిషాలు బంగారం, గంటలు ఉన్నతమైనవి.
ఎప్పుడో ఒకసారి మాత్రమే మనం వాటిని ఉపయోగించితే
ఏదో ఒకని సంతోషపెట్టడానికి, ఏదో ఒకని నవ్వించడానికి;
ఒక నిమిషం ఒక పనివాని కన్నీటిని ఆర్పవచ్చు,
సంవత్సరాల బాధను ఒక గంట తుడిచివేయవచ్చు.
నా కాలం యొక్క నిమిషాలు అంతానికి కొని తేవచ్చు

ఎక్కడో ఉన్న నిరాశను, మరియు నా కొక స్నేహితుని యివ్వవచ్చు.[4]

(4) అతి ప్రాముఖ్యమైనది, నా నూతన విలువలు ఆత్మ సంబంధమైన వాటికి **మొదటి ప్రాముఖ్యమిస్తాయి.** మన బ్రదుకుల్లో ఈలాటి ప్రాధాన్యత ఉండాలని దేవుని ఉద్దేశమైయుంది (మత్తయి 6:33), అయితే ఎక్కువ మంది దేవుని ఏర్పాటు, సంకల్పాల నుండి తొలగిపోయారు. లౌకిక స్వభావం తాత్కాలికమైనదన్న విషయం తెలిసి, నా జీవితం నిత్యత్వం మీద కేంద్రీకరించబడుతుంది. "ఒక మనుష్యుడు లోకమంతయు సంపాదించుకొని తన ప్రాణమును పోగొట్టుకుంటే అతనికేమి ప్రయోజనము? ఒక మనుష్యుడు తన ప్రాణమునకు ప్రతిగా నేమి యియ్యగలడు?" అనే లేఖన భాగాల వంటి వాటికి క్రొత్త భావం వస్తుంది (మత్తయి 16:26).

జీవించడానికి నాకు ఒకే సంవత్సరం ఉంటే మాత్రం నా దృక్పథం తప్పక మార్పు చెందుతుంది.

## గతాన్ని తీర్చి దిద్దడానికి నేను ఏ పాటైనాపడతాను

మరణాన్ని ఎదుర్కోబోవడం ఆత్మ పరిశీలనకు, నన్ను నేను పరీక్షించుకొనడానికి దారి చూపుతుంది. కొద్ది సేపటిలో నేను దేవుని ఎదుట నిలిచి, "నీవు అందుకోలేక పోయినది యిక్కడ ఉంది" అని నేను ఆయనచే చూపించుకోగోరను. "నీవు ఎక్కడ ఉన్నావు?" అని దేవుడు ఆదామును వేసిన ప్రశ్నను ఆలోచించు (ఆది. 3:9). ఒక ప్రసంగీకుడు, ఆ లేఖనాన్ని ఆధారం చేసికొని మూడు ప్రతిపాదనలపై దృష్టి నిలిపి ప్రసంగించాడు: (1) "ప్రతి ఒక్కడు ఏదో ఒక చోట ఉన్నాడు," (2) "ఎక్కువ మంది తామెక్కడ ఉండకూడదో అక్కడే ఉన్నారు," (3) "తామెక్కడ ఉండకూడదో అక్కడ ఉన్నవారు, తాము ఎక్కడ ఉండగోరరో అక్కడ ఉండబోతారు!" ఆత్మ సంబంధంగా నేను ఎక్కడ ఉండాలో నేనక్కడే ఉండడం ప్రాముఖ్యం.

జీవించడానికి ఒకే సంవత్సరం ఉండడంతో, నాకు శత్రువులను కలిగి ఉండే సామర్థ్యం లేదు. నా సహచరులతో గత సమస్యలను పరిష్కరించుకొనడానికి ప్రయత్నిస్తాను. "... మొదట వెళ్లి నీ సహోదరునితో సమాధానపడుము" అని ప్రభువు తెలిపాడు (మత్తయి 5:24). "నేను చింతిస్తున్నాను, నీవు నన్ను క్షమిస్తావా? అని అడగడానికి నా గర్వంగాని లేక నా స్వార్థంకాని అడ్డుకొననేరదు. పైగా, ప్రభువు యొక్క క్షమాపణను అపేక్షించు వాడనుగా, యితరులెవ్వరికి విరోధంగా మత్సరము లేక పగ ఉంచుకోను" (మత్తయి 6:14, 15).

అప్పుడు నా గతాన్ని దేవునితో సరిదిద్దుకుంటా. నన్ను ఈ సత్యాన్ని ఎదుర్కోనిమ్ము: మనం ఏమి చేయాలో తెలుసుకోలేక వెనుకబడ్డాం. నెలకొకసారి ప్రసంగాలుండే స్థానిక సంఘాన్ని గూర్చి నేను విన్నాను. తరచుగా వారెందుకు వాక్యోపదేశం పొందకూడదని అడిగినప్పుడు, "దానివలన మేలేమీ ఉండదు; మేము జరిగించే దానికంటె ఎక్కువగా మాకు యింతకుముందే తెలుసు" అని ఒక సభ్యుడు జవాబిచ్చాడు. వాక్యోపదేశాన్ని గురించి తప్పుడు భావన ఉంది – అది ఉద్దేశం కలిగించునదై ఉండవచ్చు – అయితే

వారి ప్రతిపాదన మాత్రం మన అందరి విషయంలో నిజమే. మనం చేసేదానికంటె మనకందరికి ఎక్కువే తెలుసు. దానిని బైబిలు "పాపము" అని పిలుస్తుంది: "కాబట్టి మేలైనదిచేయ నెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" (యాకోబు 4:17).

వ్యక్తిగతమైన తప్పొప్పుల జాబితాను తీసికొన్నట్టయితే, "గురిని ఎక్కడ తప్పిపోయానో"[5] నేను చూడగలను, అది నాకే గాని లేక యితరులకే గాని ఎంత చిన్న విషయంగా కన్పించినా, నేను దిద్దుకునే వీలుంటుంది. ఒక చిన్న ఎర్రని మరక విస్తరించిన అంటు జాడ్యంగా ప్రాకవచ్చు. చిన్నవి చెదలు యింటిని గుల్ల చేయవచ్చు. మనిషి జీవితంలోని "కొంచెము బుద్ధిహీనత" సుగంధ తైలములో చచ్చిన యీగలు పడిన సామ్యంగా ఉంటుంది (ప్రసంగి 10:1). తాను చేసిన మంచినంతటిని అది పాడుచేయగలదు. నేనెక్కడ విఫలమయ్యానో తెలుసుకోడానికి పూనుకుంటాను. "చిన్న"వైనా, "పెద్ద"వైనా నేను చేసిన పాపాలను తెలుసుకుంటాను. నా జీవితాన్ని లేఖనాలతో సరిపోల్చుకుంటాను.

నా జీవితంలోని పాపాన్ని గుర్తించి – అంగీకరించిన మీదట – తరువాత ఏమి చేయాలో నాకు తెలుసు. క్రైస్తవుడు కానివాడైతే, తన పాపము విషయమై మారుమనస్సు పొంది, పాపపు బలిగా యేసునందు నమ్మికయుంచి, ఆయన మరణంలోనికి బాప్తిస్మం[6] పొందవలసి యుంటుంది (అపొ. 2:36–38; రోమా 6:3–6). నేను దేవుని బిడ్డనైయున్నందున, నా కొరకు వేరొక క్షమా చట్టముంది: నా పాపము నాకును నా దేవునికి మాత్రమే తెలిసినదైయుంటే, అప్పుడు నేను ఆయనతో సరిచేసికొంటాను. దోషియైన క్రైస్తవునికి పేతురు యిలా తెలియజేశాడు: "కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారుమనస్సు నొంది ప్రభువును వేడుకొనుము; ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును" (అపొ. 8:22). ఒకవేళ నా పాపం యితరులు ఎరిగినదైతే, వారి ప్రార్థనల కొరకును క్షమాపణ కొరకును వారిని వేడుకొంటాను. "మీ పాపములను ఒకనితోనొకడు ఒప్పుకొనుడి; మీరు స్వస్థతపొందునట్లు ఒకనికొరకు ఒకడు ప్రార్థనచేయుడి" అని యాకోబు అన్నాడు (యాకోబు 5:16).

నేను ఎరిగిన పాపములను నేను దిద్దుకున్న తరువాత, దావీదు చేసినట్టు, నేను నా మోకాళ్లమీదికి ఒరిగి, నా రహస్య పాపముల కొరకు నేను యిలా ప్రార్థిస్తాను: "తన పొరపాటులు కనుగొనగలవాడెవడు? నేను రహస్యముగా చేసిన తప్పులు క్షమించి నన్ను నిర్దోషినిగా తీర్చుము" (కీర్తన. 19:12) నా ప్రార్థన ఏమంటే – నా పొరపాటు నేను కనుగొంటే, నా దేవుని యెదుట వాటిని సరిచేసికొనడానికే.

జీవించడానికి నాకు ఒకే ఒక్క సంవత్సరం ఉన్నట్టయితే, నా గతమంతటిని చక్కదిద్దుకొనడానికి ఏ ప్రయాసనైనా నేను పడతాను.

## భవిష్యత్తు కొరకు నాకు చేతనైన దానినంతటిని చేస్తాను

తరువాత, "ఈ జీవితాన్ని విడిచిపోక మునుపు ఏ బాధ్యతలను నెరవేర్చుకోవాలి?" అని నన్ను నేను అడుగుకుంటాను. నా మొదటి ఆలోచన నా కుటుంబాన్ని గూర్చినదై ఉండాలి. నాకు చేతనైనంతమట్టుకు వారి భౌతికమైన క్షేమాన్ని గూర్చి నేను శ్రద్ధ వహించాలి.

“ఎవడైనను స్వకీయులను, విశేషముగా తన యింటివారిని, సంరక్షింపక పోయినయెడల వాడు విశ్వాసత్యాగము చేసినవాడై అవిశ్వాసికన్న చెడ్డవాడై యుండును” (1 తిమోతి 5:8). ఏదియెలాగున్నా, వారి ఆత్మ సంబంధమైన క్షేమము నా మొదటి అక్కరయై ఉంటుంది. జ్ఞానియైన సొలొమోను యిలా అన్నాడు, “బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు” (సామెతలు 22:6). గతంలో నేర్పవలసినవాటిని నేర్పనందుకు నా హృదయం వేదనపడుతూ, – నాకు మిగిలిన ఆ సంవత్సరంలో దానిని దిద్దుకొనడానికి ప్రయత్నం చేస్తాను.

తల్లిదండ్రులకు మోషే యిచ్చిన హెచ్చరికను మనస్సులో ఉంచుకొని, ప్రభువు మార్గాన్ని నా పిల్లలకు కూర్చుండునప్పుడు, నడుచునప్పుడు, పండుకొనునప్పుడు లేచునప్పుడు నేను శ్రద్ధగా నేర్పుతాను (ద్వితీయో. 6:7). భవిష్యత్తులో వారు క్రీస్తునకు నమ్మకమైనవారై నిలిచేలా మిగిలిన నా కొద్ది కాలంలో గురిగా పెట్టుకుంటాను. నా పిల్లలతో నేను గ్రంథం పఠించుతూ ఆరాధన చేస్తాను, సంఘపు బైబిలు తరగతులలో వారు ఉండేలా చూస్తాను.[7] “వారు నడువవలసిన మార్గంలో” వారు నడిచేలా సమస్త జాగ్రత్తలు తీసికొంటాను.

సాధ్యమైతే, క్రైస్తవ విద్య ద్వారా వారి భవిష్యత్ తర్ఫీదును ఏర్పాటు చేస్తాను.[8] క్రైస్తవ పాఠశాల, క్రైస్తవ సహచరులు, క్రైస్తవ వాతావరణం అనేవి వారి క్రైస్తవ తర్ఫీదును కొనసాగించేవిగా ఉంటాయి.

అప్పుడు నా బాధ్యతలను గూర్చి ఆలోచించడంలో, ప్రభువు పనిని గూర్చి ఆలోచన చేస్తాను. పౌలు పలికిన ఈ క్రింది మాటలు నాకు వర్తింపజేయబడవచ్చు:

> అయినను శరీరముతో నేను జీవించుటయే నాకున్న పనికి ఫలసాధనమైన యెడల నేనేమి కోరుకొందునో నాకు తోచలేదు. ఈ రెంటి మధ్యను ఇరుకునబడియున్నాను. నేను వెడలిపోయి క్రీస్తుతో కూడ నుండవలెనని నాకు ఆశయున్నది, అది నాకు మరి మేలు. అయినను నేను శరీరమునందు నిలిచియుండుట మిమ్మునుబట్టి మరి అవసరమై యున్నది (ఫిలిప్పీ. 1:22-24).

గతాన్నంతా సరిదిద్దుకోడంవల్ల, నా ప్రయాణం వీడ్కోలు లాభకరమౌతుంది. కాని అందువల్ల ప్రభువు కొరకు చేయవలసిన ప్రయాస అంతమౌతుంది. ఇది క్రీస్తు ప్రయోజనానికి మంచిది కాదు. నా వీలునామాలో ప్రభు కార్యాన్ని స్మరించడంవల్ల దానిని కొనసాగించడానికి తోడ్పడగలను.[9]

ప్రభువు పని కొనసాగడానికి శ్రేష్ఠమైన మార్గాల్లో – నా స్థానంలో ప్రభువు యొక్క పనిని జరిగించే వాటిలో ఆత్మలను రక్షించడం ఒకటి. మిగిలిన నా ఒక్క సంవత్సర కాలంలో ఆత్మను క్రీస్తులోనికి నడిపించడానికి తీవ్రంగా కృషిచేస్తాను. తన వాక్యము తన వద్దకు వ్యర్థంగా తిరిగిరాదని దేవుడు సెలవిచ్చాడు (యెషయా 55:11; KJV). మరియు ఉపదేశం యొక్క సహజమైన ప్రతిఫలం బాప్తిస్మం (మత్తయి 28:19; KJV). పైగా, వాటికొరకు వెదకేవారికి ఆయన “తలుపు తెరచియుంచుతాడు” (1 కొరింథీ. 16:9). ఒకడు నిజంగా సంవత్సరంలో ఒక ఆత్మను రక్షణలోనికి నడిపించాలని

కోరుకుంటే, దేవుడు వానికి ఆ అవకాశం అనుగ్రహిస్తాడు.

లోకం యొక్క క్షేమానికి నేను చేయగలిగిందేమైనా ఉంటే లేక నేను యివ్వగలిగిన అతి శ్రేష్ఠమైనదేమైనా ఉంటే – ఒక ఆత్మను రక్షణలోనికి నడిపించగలగడమే. తాము మరువబడకుండ ఉండాలని కోరి తమ మరణానికి ముందు గొప్ప జ్ఞాపక చిహ్నాలు కడతారు. రాజుల సమాధులు కాకుంటే పిరమిడ్స్ అనేవి మరేమి? పిరమిడ్స్‌ను గూర్చి మనకు ఎక్కువగా తెలుసుగాని ఆ రాజులను గూర్చి మనకు అంతగా తెలియదు. భౌతికమైన జ్ఞాపక చిహ్నాలు వాటి అర్థాన్ని మెల్లగా కోల్పోతున్నాయి. ఏదియెలాగున్నా, మనం ఒక ఆత్మను రక్షణలోనికి నడిపించినప్పుడు, అంతములేని సజీవమైన జ్ఞాపకార్థపు కట్టడాన్ని మనం ఆరంభిస్తాం. ఆ ఆత్మ యితరుల మీద తన ప్రభావాన్ని చూపితే, వారు యింకా యితరుల మీద ప్రభావాన్ని కనుపరచేలా కొనసాగుతుంది. అలా అలా విమోచనా గొలుసు స్థిర స్థాయిగా నిలుస్తుంది.

జీవించడానికి నాకు ఒకే ఒక్క సంవత్సరం ఉన్నట్టయితే, భవిష్యత్తులో ప్రభువు యొక్క పనికి ఏదో ఒక ఏర్పాటు చేస్తాను – మరియు నా సొంత భవిష్యత్తుకు కూడా ఏర్పాటు చేసికొంటాను.

## ఆత్మ సంబంధమైన నా జీవితాన్ని వృద్ధి చేసికొంటాను

కేవలం ఒక్క సంవత్సరంలోనే నా ఆత్మ ఆత్మయై ఉన్న దేవుని సముఖానికి వెళ్లనుంది (యోహాను 4:24). ఆయన సముఖంలో, ఆత్మ సంబంధమైనది మాత్రమే నిజమై యుంటుంది. దైవికమైన సంధింపుకు సిద్ధంగా ఉండాలంటే, నేను నా ఆత్మ సంబంధమైన జీవితాన్ని వృద్ధి చేసికోవాలి.

ఆత్మ సంబంధమైన వృద్ధికి నాకు రెండు మార్గాలు తెరువబడియున్నాయి. మొదటిది ఎక్కువ బహిరంగమైనది, అది సంఘ జీవితానికి సంబంధించింది (ఎఫెసీ. 1:22, 23). నేను సంఘ కూడికల కన్నిటికి హాజరౌతాను, నేను అలా చేయాలని దేవుడు కోరతాడు (హెబ్రీ. 10:25) అంతేకాకుండ, ఆ కూడికలు ఆత్మ సంబంధంగా నన్ను బలపరచవచ్చు. సంఘం యొక్క పనిలో నేను చురుకైన పాత్రను వహిస్తాను. గతంలో అధికంగా చేయడానికి గాను నేను నా తలాంతులను, సామర్థ్యాలను పెంచుకోనందుకు నేను దుఃఖిస్తాను. అడగాలని వేచియుండడానికి మారుగా, నేను చేయగలిగిందంతా, “భళా, నమ్మకమైన మంచి దాసుడా” (మత్తయి 25:21ఎ; KJV) అని ప్రభువైన యేసుచే అనిపించుకొనడానికి గాను, శక్తివంచన లేకుండ పని చేయడానికి ముందుకు వస్తాను.

పైగా, నా ప్రయాసల్లో నేను దృఢంగా ఉండ ప్రయత్నిస్తాను. కొన్ని సార్లు ప్రభువు యొక్క సేవలో “వెచ్చగాను” “చల్లగాను” కొట్టుమిట్టాడాను. ఆది క్రైస్తవులు “ఎడతెగక ఉండిరి” అని మనం చదువుతాం (అపొ. 2:42). “స్థిరులును, కదలనివారును, ప్రభువు కార్యాభివృద్ధియందు ఎప్పటికిని ఆసక్తులునైయుండుడి” అని పౌలు హెచ్చరించాడు (1 కొరింథీ. 15:58). తన్ను వెంబడించువారిలో నులివెచ్చని స్థితిని ద్వేషిస్తానని ప్రభువైన యేసు స్వయంగా చెప్పాడు (ప్రకటన 3:16). నా చివరి సంవత్సరంలో, ప్రభువు పనిపట్ల

నేనెల్లప్పుడు “చురుకుగానే” ఉంటా. ఎవరో ఒకరు యిలా వ్రాశాడు:

> ఒక్క జీవితం మాత్రమే,
> అది త్వరలో గతించిపోతుంది;
> క్రీస్తు కొరకు ఏమి చేశామో
> అది మాత్రమే మిగిలిపోతుంది.[10]

ఆత్మ సంబంధంగా వృద్ధి చెందే రెండవ మార్గం ఎక్కువగా రహస్యమైనది లేక వ్యక్తికి సంబంధించినదై ఉంది. నేను బైబిలును క్రమంగా చదువుతాను. అది చేయలేక పోవడానికి “నేను చాల అలసిపోయాను,” “నాకు సమయం కుదరడం లేదు” అనే సాకులు ఉండబోయేదే లేదు. నేను యథార్థ వర్తనుడనైతే, నేడు దేవుని వాక్యం కంటె ఎక్కువ సమయాన్ని వార్తా పత్రికలతోను, T. V.తోను గడుపుతున్నట్టు అంగీకరించాలి. తాత్కాలిక వస్తువులు తన ప్రభావాన్ని కోల్పోతూ, నిత్యత్వాన్ని గూర్చి అధికంగా మాట్లాడే బైబిలు వైపు నా దృష్టిని మరల్చుతాను. “దేవుని యెదుట యోగ్యునిగాను సిగ్గుపడనక్కరలేని పనివానిగాను, సత్యవాక్యమును సరిగా విభజించువానిగాను,” నన్ను నేను దేవునికి కనబరచుకొనడానికి (2 తిమోతి 2:15) నేను శ్రద్ధ వహిస్తాను. దేవుని వాక్యం వినడంవలన విశ్వాసం వస్తుందని బైబిలు అంటుంది (రోమా 10:17). నా విశ్వాసం అభివృద్ధి చెంది, నేను శాంతిని భద్రతను నూతనంగా పొందాను. ఇంతకు ముందు నా కాల నిర్ణయ పట్టికలో క్రమముగా బైబిలు పఠనం చేర్చబడనందుకు విచారిస్తున్నా.

చివరిగా, త్వరలో నేను దేవుని ముఖాముఖిగా చూడబోతున్నాను గనుక ఆయనతో ఎడతెగని ఉత్తరప్రత్యుత్తరాలు పెట్టుకోగోరతాను. అదెలాగో పౌలు తెలిపాడు: “ఎడతెగక ప్రార్థన చేయుడి” (1 థెస్స. 5:17). గతంలో, నేను అనుభవించే దీవెనల కొరకు నేను దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుటలో అలక్ష్యం చేసియుండవచ్చు; తీర్మానాలు చేసికొనడానికి దేవుని జ్ఞానం కొరకు నేను అర్థించి యుండకపోవచ్చు, క్షమించుమని ఆయనకు విన్నవించుకొనడంలో గడుపుతాను. రెండు నిమిషాల ప్రార్థన నా ఆత్మ సంబంధమైన స్థితి మీద గతంలో భారంగా ఉండియుండవచ్చు. అయితే యిప్పుడు నా ఆలోచనలకన్నింటికి ఒక గంట సమయం కూడ చాలనంతగా నా మనస్సు నిండిపోయింది.

అవును, జీవించడానికి నాకు ఒకే ఒక్క సంవత్సరం మిగిలియున్నట్టయితే, పరలోకం అని పిలువబడే సిద్ధపరచబడిన ఆ స్థలం కొరకు నేను సిద్ధపడడానికిగాను నా ఆత్మ సంబంధమైన స్థితిని దాని పూర్తి స్థాయికి పెంపొందించుకొనడానికి నేను కృషిచేస్తాను (యోహాను 14:3).

## ముగింపు

“జీవించడానికి నాకు ఒకే సంవత్సరం ఉంటే ఏంటి?” అనే ప్రశ్నను ఆలోచిస్తూ, నేను చేసుకున్న కొన్ని తీర్మానాలు యివి. ఆ ప్రశ్నను శ్రద్ధగా ఆలోచించడంవలన ఎవరి జీవితంలోనైనా అది వ్యత్యాసం కలిగిస్తుంది.

ప్రతి సంవత్సరం, నెల, వారం లేక దినం భూమిమీద మనకు చివరిది అనుకున్నట్టు మనం జీవించవలసియుంటుంది. భూమిమీద తాను గడిపేది యిదే చివరి దినమని తాను ఎరిగియున్నట్టయితే, దాన్ని ఎలా గడుపుతారని జాన్ వెస్లీని అడిగినప్పుడు, అతడిచ్చిన సమాధానమిది: "ఎందుకు, నేను యిప్పుడు దానిని గడపడానికి ఉద్దేశించినట్టే, ఈ సాయంత్రం నేను గ్లా చెస్టర్‌లో ప్రసంగించాలి, మరల రేపు ఉదయం 5 గంటలప్పుడు, … మార్టిన్ యింటికి మరమ్మత్తు చేయాలి, నా కుటుంబంతో ముచ్చటించి వారితో కలిసి ప్రార్థించాలి, మామూలుగానే 10 గంటలప్పుడు నేను నా గదిలోనికి వెళ్లి, నా పరలోకపు తండ్రికి నన్ను నేను అప్పగించుకుంటాను, విశ్రాంతికై పండుకొంటాను మహిమలో మేల్కొనడానికి (నిరీక్షిస్తాను)."[11] మరోవిధంగా చెప్పాలంటే, అతడు తన చివరి దినాన్ని తక్కిన దినాలవలెనే జీవిస్తాడు. చనిపోడానికి మనం ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలి. మనం చనిపోడానికి సిద్ధపడకపోతే, మనం జీవించడానికి సిద్ధంగాలేం.

జీవించడానికి నీకు ఒకే ఒక్క సంవత్సరం ఉన్నట్టయితే, నీవు ఏమి చేస్తావు? నీవు సిద్ధంగా ఉంటావా? పాపక్షమాపణ కొరకు నీవు బాప్తిస్మం పొందావా (అపో. 2:38)? నీవు క్రైస్తవుడవైయుంటే, నమ్మకమైన వాడవుగా ఉన్నావా (ప్రకటన 2:10)? ప్రభువుకు లోబడవలసిన అవసరం ఉంటే, యిప్పుడే లోబడు!

సూచనలు

[1]నీవు ఈ పాఠాన్ని ఎప్పుడు ఉపయోగించినా సరియైన సంవత్సరాన్ని ఉపయోగించు. "క్రీస్తు మరల వచ్చియుంటే" లేక యితర ప్రసంగాల్లో యిది ఉపయోగించబడింది (Dallas: Christian Publishing Co., 1965), 198-210. [2]*Poor Richard's Almanac* (June 1746), quoted in John Bartlett, *Familiar Quotations*, 16th ed., gen. ed. Justin Kaplan (Boston: Little, Brown and Co., 1992), 310. [3]"కాలమును విడుదల చేయుచు" అని KJVలో ఉంది. "అవకాశాన్ని కొంటూ" అని ఆది భాషను తర్జుమా చేయవచ్చు. [4]రచయిత తెలియదు. [5]పాపము అనే పదానికి ప్రాథమిక భావము – "గురి తప్పుట." [6]"బాప్తిస్మము" అంటే నీళ్లలో ముంచబడుట. [7]బిడ్డలకు తర్ఫీదు యిచ్చుటలో మీ ప్రాంతంలో లభ్యమయ్యే అవకాశాలను ప్రస్తావించు. మీ ప్రాంతంలో వేసవిలో బైబిలు క్యాంపులు, ప్రత్యేకమైన తర్ఫీదు ప్రోగ్రాములు ఉంటాయి. [8]ఈ అవకాశము ప్రతిచోట లభ్యమయ్యేది కాదు. అయితే అలాటి అవకాశం లభ్యమయ్యే స్థలాల కొరకు దీన్ని నొక్కి చెప్పాను. [9]ఉదాహరణకు, తన వీలునామాలో స్థానిక సంఘాన్ని చేర్చవచ్చు. యింకా యితర – ట్రూత్ ఫర్ టుడే వరల్డ్ మిషన్ స్కూల్‌వంటి మంచి పనులను చేర్చవచ్చు. [10]రచయిత తెలియదు.

[11]Quoted in Archibald Naismith, *2400 Outlines, Notes, Quotes and Anecdotes for Sermons* (Grand Rapids, Mich.: Baker Book House, 1975), 234.